

# శ్రీశ్రీ

# భారతయోధుల గాథలు

## బుర్రకథ

వినరా సోదర వీరకుమారా
భారత యోధుల గాథలు ॥తందానతాన॥
సంగర రంగ విహారులు-సై
శాత్రవ దళ సంహారులు-సై
దీక్షా కంకణ ధారులు-సై
కవోష్ణ రుధిరోద్గారులు-సై
ఒకరా యిద్దరా వేలూ, లక్షలూ ఉన్నారెందరో
ధీరులు.
వారిలో ప్రాతః స్మరణీయుడు-ఎవరు
సూర్యుడు క్రుంకని సామ్రాజ్యానికి
ప్రభువుల మనుకొను బ్రిటిష్‌వారిపై
నాలుగు చెరగుల నేలకు మేమే నాధులమనుకొను
తెల్ల దొరలపై
కొదమసింగమై ఉరికాడా
క్రూరుల కుత్తుక నరికాడా
సేనలు నౌకలు విమానాలతో
చిత్తం వచ్చిన రీతిన భారత
దేశం మూల్గుల పీల్చే దుష్టుల
పీచ మడంచగ లేచినవాడు
కొదమ సింగమై ఉరికాడా
క్రూరుల కుత్తుక నరికాడా
అదిగదిగదిగో అతడే అతడే
స్వతంత్ర భారత దళ నిర్మాత
అతడే భారత జాతికి నేత
జన గణ మంగళ భాగ్య విధాత
వచనం : యిపుడే కాదు స్వాతంత్ర సమరం
ముమ్మరంగా
సాగుతున్న తొలిరోజుల్లో కత్తికి కత్తే
కావాలంటున్నాడు-అటుచూడు.
రగడ : సాయుధ సేనల జయించడానికి
సాయుధ సమరం సాగించాలని
హింసకు జవాబు ప్రతిహింసన్నాడా
రణమే స్వేచ్ఛకు రాజమార్గ మన్నాడా
స్వాతంత్ర్యం తన పేరన్నాడు
ప్రపంచమే తన ఊరన్నాడు
జైలే తన చిరునామా అన్నాడు
అతడే అతడే చంద్రశేఖర అజాద్
వచనం : సాంఘిక న్యాయానికి....
సమాజ క్షేమానికి
శాస్త్రీయ సామ్యవాదమే ఏకైక మార్గమని
తొలిసారిగా చాటినవాడు
రగడ : తూర్పువాకిట ఎర్రరంగు
అమరవీరుడు భగన్‌సింగు
బాంబువేసి-కత్తిదూసి
భరతజాతిని మేలుకొలిపి
తెల్లదొరలకు బల్లెమయినాడా-భగత్‌సింగు
ఉరిస్తంభం ఊపివేశాడా-భగత్‌సింగు
స్వరాజ్యానికి బాటవేసాడా

స్వరాజ్యానికి బాటవే:
ఉరి స్తంభం ఊపివే:
తెల్లదొరలకు బల్లెమ: ునాడా-భగత్‌సింగు
సాకీ : సువిశాలాం(ధకు విప్ల వజ్యోతి సీతారామ
రాజు ఎ ల్లూరి సీతారామరాజు
నవచైతన్య నికేతన ూర్గదర్శకుడు సీతా
రామరాజు మన సీతారామరాజు.
రగడ : ఢణం ఢణాఢణ ఢణ ఢణ ఢణఢణ
రణ నిస్వహణ (పణ ధ్వనులే
మన్యమంతటా మార మోగగా
సీతారామరాజు
(పళయ భయంకర ూపందాల్చి
సీతారామరాజు
పాశుపతా(పచాపం ల్చి-సీతారామరాజు
మధ్యందిన మా ర్తాం నివోలె
బయలుదేరినాడు
ఎలా బయల్దేరాడంటే
రగడ : జంట శార్దూలాలు ంట వస్తుండగా
కంటకావృత మహాకా ునాధ్యములలో
కాలినడకను పోయి ోయవీరుల చేరి
వారిలో స్వాతం(త్య ాంఛ రగిలించాడు
విప్లవ ధ్వజము విను ధి నెగిరించాడు
పరదాస్యశృంఖలాచే దనమే ధ్యేయముగా
తెల్లదొరలమీద పోర (పకటించాడు
వచనం : ఎన్నెన్నో పోరా లలో రాటుతేలిన
తెల్లసైన్యాలను రమ రమి మూడు
సంవత్సరాలపాటు ాడు చెరువుల
నీళ్లు తాగించాడు.
ఆ తరువాత ఒకఉద యాన సీతారామరాజు
సంధ్యావందన మా ించగా బయలు
దేరినాడు
ఎవరు రాని ఏకాం సరోవరతీరం
చేరాడు
(పశాంతమైన ఆయ ఫాలభాగంవెనుక
ఎన్నో ఆలోచనల ...అవి తనగురించి
కాదు
తన దేశం:గురించి.. తన (పజలగురించి
(పజలకు స్వాతం( ం...దేశానికి
విమోచనం
అని ఆలో స్తున్నా ు.
ఆ అదనుకోసమే ఎదురుచూస్తున్నాయి
తెల్లరాబందులు
ఒక కొమ్మపై తెల్ల కి
యింకొక్క కొమ్మ నల్లకాకి
గుబురులో ఒక గ టనక్క
పొదలలో ఒక ఊ కుక్క




పొంచి పొంచి కూర్చున్నాయి
తొంగితొంగి చూస్తున్నాయి
అటువంటి వాతావరణంలో సీతారామరాజు
తదేకధ్యానంతో తన ఆరాధ్యదైవాన్ని
స్మరిస్తూ
కొలనులో మునక వేశాడు

(అమ్మా అనే కేక)

ఫెళఫెళ ఫెళఫెళ పిడుగుల్లాగా
గుళ్ళవర్షమే కురిసింది
దూసుకుపోయే గుండ్లకు రాజు
గిలగిల విలవిల లాడాడు
గాలి జాలిగా ఆరటపడి నిట్టూరుపు విడిచింది
కాసారమే కరిగి ఎర్రటి కన్నీరొలికింది
అడుగులు తడబడ నెత్తుటిధారల మడుగులో రాజు
ఆం(ధదేశమా నమోనమో అని అసువులువిడిచాడు
ఉదయవేళనే ఉజ్జ్వలభానుడు అస్తమించినాడా
యువకిశోరుడే తొలివయస్సులో అంతరించినాడా
లేదు; సూర్యుడస్తమించలేదు, శూరులంతరించిపోరు
ఒక యోధుని మరణం : శతవీరుల జననం
ఇంతటితోనే వీరుల గాధలు అంతంకాలేదు
స్వేచ్ఛనిమిత్తం చిందిన నెత్తురు వ్యర్థం కాబోదు
అదే నెత్తురూ...అదే సత్తువా-అదే స్వేచ్ఛకై
ఆరాటం
ఆఖరి శ(తువు నవతలికి తరిమేదాకా ఆగదు
పోరాటం
స్వరాజ్యసాధన సమరవ్యూహవిహారులదే ఇక
సారధ్యం

జననీ దాస్యవిమోచనమే మనజాతికి తక్షణకర్తవ్యం
అహోరా(తులాహారం నిద్రా విసర్జించి లేద్దాం
మహస్సహ(స జ్వాలాతోరణ మాలిక లెగరేద్దాం
బోలో స్వతం(త భారత్‌కీ జై.
("అన్నపూర్ణా ఇంటర్నేషనల్" వారి
సౌజన్యంతో)

# ఆమె

పాలిస్తున్నపుడూ
లాల పోస్తున్నపుడూ
కాటుక పెడ్తున్నపుడూ
తిలకం దిద్దుతున్నపుడూ
అందరిలాగే నీవూ
ఒక అమ్మ వనుకున్నాను.

అర్ధరా(త్రి
మొద్దు నిద్రలో
నేను కదిలితే
పావ అనుకుని
నన్ను జో కొట్టినపుడు మా(తం
నీ మాతృత్వం
నన్ను స్పృశించింది.

డాక్టర్ పరుచూరి రాజారామ్